RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | ఆదివారం | 07.14.2024

సంపుటి 326 | సంచిక 1 | పేజీలు : 04 | వెల : రూ.5



## కాంగ్రెస్‌లోకి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు :**శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ లో చేరారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యేతో పాటు సీఎం సమక్షంలో పలువురు కార్పొరేటర్లు, అనుచరులు కాంగ్రెస్ లో చేరారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్,తదితరులు కాంగ్రెస్ లో చేరారు. అంతకుముందు ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పదేళ్ళు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పని చేసి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసాను. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో అభివృద్ధి అనేది సరిగ్గా జరగటం లేదు. నియోజకవర్గం అభివృద్ధి కొరకు కార్యకర్తలు, శ్రేయోభిలాషుల సూచనలతో పార్టీ మారుతున్నానని అన్నారు.

రెండు జాతీయ పార్టీల మధ్య

## నలిగిపోతున్న కేసీఆర్

- కవిత అరెస్టుతో బీజేపీ ఒకవైపు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కుంటూ మరోవైపు కాంగ్రెస్



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

బీఆర్ఎస్.. ప్రస్తుతం తెలంగాణలో కనుమరుగవుతున్న పార్టీ. కాంగ్రెస్, బీజేపీ నేతలను ఈ అంశంపై పలకరిస్తే, కనుమరుగైపోయిన పార్టీ అని అంటారు. వాళ్ల మాటలు ఎలా ఉన్నా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన సీట్లు, సాధించిన ఓట్లను బట్టి బీఆర్ఎస్ ప్రాభవం క్రమక్రమంగా తగ్గిపోతోంది. ప్రచార సమయంలో బీజేపీ, కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలుపుతానన్నారు కేసీఆర్. కానీ, ఇప్పుడు ఆ రెండు పార్టీల మధ్యే ఆయన నలిగిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. వరుస ఓటముల తర్వాత కేసీఆర్ పెద్దగా బయట కనిపించడం లేదు. ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. అటు చూస్తే కుమార్తె కవిత జైలులో ఊచలు లెక్కబెడుతున్నారు. కేటీఆర్ మాట వినే నేతలు తక్కువే. ఇదే అదునుగా పార్టీ నుంచి వలసలు జోరందుకున్నాయి.



## అనంత్ అంబానీ పెళ్లి ఖర్చు 5 వేల కోట్లు

హాలీవుడ్ సెలెబ్రిటీలతో పాటు పలు దేశాల రాజకీయ నేతలకి,

## బడా వ్యాపారులకు ఇన్విటేషన్

**అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ వివాహ వేడుకకు సెలెబ్రిటీలంతా తరలివస్తున్నారు. ఇండియాలో ఎవ్వరూ చూడని స్థాయిలో చాలా గ్రాండ్‌గా ఈ వెడ్డింగ్ జరుగుతోంది. ఈ పెళ్లి గురించి భారత్‌లోనే కాదు. ప్రపంచ దేశాల్లోనూ మాట్లాడుకుంటున్నారు. హాలీవుడ్ సెలెబ్రిటీలతో పాటు పలు దేశాల రాజకీయ నేతలకి, అంతర్జాతీయంగా ఉన్న బడా వ్యాపారులకు ఇన్విటేషన్ పంపింది అంబానీ ఫ్యామిలీ. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించింది.**

**ముంబై - ప్రభాత సూర్యుడు :**

ఈ గెస్ట్ లిస్ట్‌లో బాలీవుడ్ ప్రముఖులతో పాటు క్రీడా రంగానికి చెందిన వాళ్లూ ఉన్నారు.ఇదంతా పక్కన పెడితే అసలు అంబానీ ఈ పెళ్లి కోసం చేస్తున్న ఖర్చు గురించే అంతా మాట్లాడుకుంటున్నారు. ఇక్కడే కాదు. అంతర్జాతీయంగా కూడా ఇదే హాట్ టాపిక్ అయింది. ప్రీవెడ్డింగ్ వేడుకల్నీ రెండు సార్లు చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసింది. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అయితే పెళ్లికి ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానిపై ఎవరి అంచనాలు వాళ్లకున్నాయి. ఇప్పుడున్న సమాచారం ప్రకారమైతే కనీసం రూ.4`5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలుస్తోంది. ''వామ్మో ఇంతా'' అని మనకి అనిపిస్తుంది కానీ..అంబానీకి ఉన్న ఆస్తిలో ఇది అణువంతే. ముకేశ్ అంబానీకి ఉన్న మొత్తం ఆస్తి విలువలో ఇది 0.5% మాత్రమే. ఓ సాధారణ కుటుంబానికి చెందిన తండ్రి తన కొడుకు పెళ్లి కోసం చేసే ఖర్చుతో పోల్చుకుంటే ఇది చాలా తక్కువే అన్నమాట. ఎవరి ఆస్తిని బట్టి వాళ్ల ఖర్చుని లెక్కిస్తే ఇది తక్కువగానే కనిపిస్తుంది. అయితే...కొంత మంది ఈ ఖర్చు గురించి అనాలసిస్ కూడా చేస్తున్నారు. ముకేశ్ అంబానీ ఆస్తుల విలువ 123.2 బిలియన్ డాలర్లు. అందులో అనంత్ అంబానీ పెళ్లి కోసం చేస్తున్న ఖర్చు రూ.4`5 వేలు కోట్లు. ఇండియాలో సాధారణ ప్రజలు తమ పిల్లల పెళ్లి కోసం ఆస్తిలో 5`15% మేర ఖర్చు చేస్తారని అంచనా.రూ.50`కోటి వరకూ ఆస్తి ఉంటే పెళ్లి కోసం రూ.10`15 లక్షల ఖర్చు చేస్తారు. అదే రూ.10 కోట్ల కంటే ఎక్కువ ఆస్తి ఉంటే రూ.కోటిన్నర వరకూ పెళ్లి కోసం ఖర్చు పెట్టే అవకాశముంటుంది. ఇలా పోల్చుకుని చూస్తే ముకేశ్ అంబానీ తన కొడుకు పెళ్లి కోసం చాలా తక్కువగా ఖర్చు చేస్తున్నట్టే లెక్క. తన ఆస్తి మొత్తంలో కనీసం 1% కూడా పెట్టడం లేదన్నమాట. ఇంత తక్కువ ఖర్చు చేస్తేనే సెలబ్రేషన్స్ ఈ రేంజ్‌లో ఉంటే ఇంకాస్త ఎక్కువ బడ్జెట్ పెట్టి ఉంటే ఇంకా ఏ స్థాయిలో ఉండేదో.

నటుడు రాజ్‌తరుణ్ ప్రియురాలు

## లావణ్య సూసైడ్ అటెంప్ట్



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

నటుడు రాజ్‌తరుణ్ ప్రేమ కేసులో లావణ్య పెట్టిన మెసేజ్ సంచలనంగా మారుతోంది. చచ్చిపోతున్నానంటూ ఓవైపు లాయర్‌కు మెసేజ్ చేసిన ఆమె, డయల్ 100కు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పారు. తన చావుకు రాజ్‌తరుణ్, మాల్వీ ఫ్యామిలీయే కారణమని చెప్పారు. నటుడు రాజ్‌తరుణ్ లావణ్య కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఇప్పుడు లావణ్య పెట్టిన మెసేజ్ అందర్నీ షాక్‌కి గురి చేస్తోంది. తాను చచ్చిపోతున్నానంటూ లాయర్, పోలీసులకు ఒకేసారి సమాచారం ఇచ్చిన లావణ్య టెన్షన్ పెట్టారు. ముందు లాయర్‌తో కేసు విషయంలో చాటింగ్ చేస్తూ తాను వెళ్లిపోతున్నానంటూ మెసేజ్ చేశారు. రాజ్‌తరుణ్ లేకుండా తాను జీవించలేనని మెసేజ్ చేసిన లావణ్య ఈ లోకం నుంచి వెళ్లిపోతున్నానంటూ చెప్పుకొచ్చారు.



## సామాన్య కార్యకర్తనే సీఎం అవుతాడు

- దుమారం రేపుతున్న ధర్మేంద్ర ప్రధాన్ కామెంట్స్

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

ఢిల్లీ నుంచి వచ్చి తెలంగాణ బీజేపీలో అలజడి రేపి వెళ్లారు ధర్మేంద్ర ప్రదాన్. సామాన్య కార్యకర్త సీఎం అవుతారన్న ఆయన వ్యాఖ్యలపై.. ఎవరా వ్యక్తి అని సీనియర్లు, జూనియర్లు



నూతన బస్సులను ప్రారంభించిన

## కోమటి రెడ్డి, పొన్నం

**నల్లగొండ ప్రభాత సూర్యుడు :**నల్లగొండ నుండి రాజధాని హైదారాబాద్‌కు 3 డీలక్స్, ఒక ఏసీ బస్సు, ఒక పల్లె వెలుగు బస్సులను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ శనివారం ప్రారంభించారు. తరువాత బస్ స్టాండ్ నుండి జ్యోతిరావు పూలే భవన్ వరకు బస్సులో ప్రయాణం చేసారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. నల్గొండకి సంబంధించి ఆర్టీసి పరంగా తీసుకోవాల్సిన అంశాల పై మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఏసీ బస్సు ప్రారంభోత్సవం సందర్భంగా వారికి ధన్యవాదాలు. ఆర్టీసి సంస్థకు ,కార్మికులకు ఉద్యోగులకు రోడ్ల శాఖ మంత్రి గా మీరు అందిస్తున్న సహకారం కి రవాణా మంత్రి గా ధన్యవాదాలు తెలుపుతున్న. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.నూతనంగా వెయ్యి బస్సులు ప్రారంభించుకున్నం.నల్గొండ జిల్లాలో 7 బస్ డిపోలు, 34 బస్ స్టాండ్లు,రోజుకు 645 బస్సులతో 2 లక్షల 55 వేల కిలోమీటర్లు తిరుగుతూ, దాదాపు 3 లక్షల ప్రయాణికులను తరలిస్తుంది.కొత్తగా బస్సులు కావాలని అడిగారు. దసరా లోపు 7 డిపోలకు 30 ఎక్స్ ప్రెస్, 30 లగ్జరి బస్సులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశానుసారం ఈజిల్లా కి ఇవ్వడం జరుగుతుంది.నార్కెట్ పల్లి బస్సు డిపో పునర్వైభవం తీసుకొస్తాం.అన్ని ప్రాంతాలకు బస్సులు నడిపేవిధంగా చర్యలు తీసుకుంటుంది.తెలంగాణలో ఆర్టీసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచితంగా ప్రయాణం అందిస్తున్నాం. ఆర్టీసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ పెండిరగ్ బాండ్స్ ఏరియల్స్ ఇచ్చాం. ఇప్పటికీ 280 కోట్లలో 80 కోట్లు చెల్లించాం. మిగిలినవి త్వరలో వాళ్ల ఖాతాలో వేస్తమనా అన్నారు. ఆర్టీసి 3035 ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చాం. నియామక ప్రక్రియ చేపడుతున్నాం ఇప్పటికే వెయ్యి బస్సులు కొనుగోలు చేశాం. మరో 1500 బస్సులు త్వరలోనే రొడ్డెక్కనున్నాయి. నష్టాల్లో ఉన్న ఆర్టీసి ఆపరేషన్ లాస్ లేకుండా చూస్తున్నాం. ప్రభుత్వ సహకారం తో రోజు వారి నష్టాలు లేకుండా చూస్తున్నామని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ నల్గొండ నుండి హైదారాబాద్ కి ఏసీ బస్సులు ప్రారంభించాం. అన్ని జిల్లా కేంద్రాల్లో నుండి

మిగతా 2లో



## ఏపీకి యువ ఐఏఎస్ అధికారి కృష్ణ తేజ

**విజయవాడ - ప్రభాత సూర్యుడు**

కేరళలో కలెక్టర్‌గా పనిచేస్తున్న ఏపీకి చెందిన యువ ఐఏఎస్ అధికారి కృష్ణ తేజ రాష్ట్ర సర్వీసులకు డిప్యూటేషన్‌పై రానున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏరికోరి ఆయన్ను కోరుకోవడంతో కేంద్రం ఆయన్ను మూడేళ్లపాటు డిప్యూటేషన్‌పై ఏపీకి పంపేందుకు అంగీకరించింది. ఆపరేషన్ కుట్టునాడు పేరిట 48 గంటల్లోనే దాదాపు రెండున్నర లక్షల మంది


వివరాలు2లో...

## పేదరికం లేని సమాజం నా జీవిత లక్ష్యం

- సంపద సృష్టి ద్వారా సంక్షేమం అందుతుంది
- అక్షయ పాత్ర ద్వారా మళ్లీ రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తాం
- అనంత శేష స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి/కొలనుకొండ - ప్రభాత సూర్యుడు**

ధర్మాన్ని కాపాడటానికి విశ్వాసాన్ని కలిగించే ధార్మిక సంస్థలు ఉండటం అందరి అదృష్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రపంచాన్ని ముందుకు నడిపించేంది కేవలం నమ్మకమేనని, మనకు తెలియని ఏకైక శక్తి దేవుడేనని అన్నారు. తాడేపల్లి సమీపంలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అనంత శేషస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...''ఏ కార్యక్రమాన్నైనా సజావుగా చేయగలుగుతామన్న నమ్మకాన్ని హరేకృష్ణ మూవ్ మెంట్ మనకు కలిగిస్తుంది. హరే కృష్ణ గోకుల్ కృష్ణ క్షేత్రాలు దేశంలో 20 ఉన్నాయి... ప్రపంచంలో 5 ఉన్నాయి. హరేకృష్ణ మూవ్ మెంట్‌తో పోటీపడి ఇస్కాన్ కూడా కార్యక్రమాలు చేస్తోంది. మధుపండిత్ దాస అనుకున్నది సాధిస్తారు. నమ్మిన



సిద్ధాంతం కోసం కష్టపడతారు. సత్యగౌర చంద్రదాస్ కూడా ఐఐటీలో చదివారు. హరేకృష్ణ మూవ్ మెంట్ లో ఐఐటీలో చదివిన వారు 50 మంది ఉన్నారు. ఇస్కాన్ లో కూడా ఐఐటీలో గ్రాడ్యుయేషన్ పొందిన వారున్నారు. మన దేశ

మిగతా2లో...



## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా శివసేనారెడ్డి బాధ్యతలు

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**
రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నూతన చైర్మన్ గా శివసేనారెడ్డి శనివారం గచ్చిబౌలిలోని సాట్స్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. శివసేనారెడ్డికి.. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంత్రి మొక్కను నాటారు.



## ఏపీకి యువ ఐఏఎస్ అధికారి కృష్ణ తేజ

**మొదటిపేజీ తరువాయి..** ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వరద ముప్పు నుంచి వారి ప్రాణాలు కాపాడి దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకున్న యువ ఐఏఎస్ అధికారి మైలవరపు కృష్ణతేజ ఏపీకి రానున్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఏరికోరి మరి తనను ఓఎస్డీగా నియమించుకోవడంతో ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఆయన్ను కేరళ నుంచి మూడేళ్లపాటు డిప్యూటేషన్‌పై పంపించేందుకు కేంద్రం అంగీకరించింది. సమర్థవంతమైన అధికారులను ఒడిసిపట్టి కీలకశాఖల బాధ్యతలు అప్పగిస్తున్న సీఎం చంద్రబాబు..ఏపీకే చెందిన యువ ఐఏఎస్‌అధికారిని రాష్ట్రానికి తీసుకురానున్నారు.

**ఆరంభమే అదరగొట్టాడు**
2017 కేడర్‌కు చెందిన యువ ఐఏఎస్ అధికారి మైలవరపు కృష్ణ తేజ తొలిపోస్టింగ్ కేరళలోని అలెప్పి జిల్లా సబ్‌కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయన బాధ్యతలు చేపట్టిన ఏడాదిలోపే కేరళను భారీ వర్షాలు ముంచెత్తాయి. అలెప్పీలోనూ వరదలు ముంచెత్తనున్నాయన్న సమాచారం తెలుసుకున్న కృష్ణతేజ వెంటనే స్పందించారు. వరదలు పోటెత్తితే దాదాపు లక్షలాది మంది ప్రాణాలకు ప్రమాదం అని తెలుసుకుని అన్నిశాఖలను సమన్వయం చేసుకుని కేవలం 48 గంటల్లోనే సుమారు రెండున్నర లక్షల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని....ప్రజల తరలింపులో ఆయన స్వయంగా పాల్గొన్నారు. చాలామంది ప్రజలు తాము ఉంటున్న చోటు నుంచి బయటకు వచ్చేందుకు అంగీకరించకపోవడంతో స్వయంగా ఆయనే బోటులో అక్కడి వెళ్లి వారికి నచ్చజెప్పి బయటకు తీసుకొచ్చారు. ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోగానే....ఆయన ఊహించినట్లే వరద పోటెత్తి చాలా ఇల్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడి వరదలు పెద్ద బీభత్సం సృష్టించాయి. వేలాదిమంది ప్రాణాలు కాపాడిన ఆ యువ ఐఏఎస్ అధికారిని అక్కడి ప్రజలందరూ దేవుడితో సమానంగా కొలిచారు.ఒక్కసారిగా కృష్ణతేజ పేరు దేశవ్యాప్తంగా మారుమోగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన సేవలను కొనియాయి. అవార్డులతో సత్కరించాయి. కేవలం వరదల నుంచి కాపాడటమే గాక... ఆ తర్వాత దాతల సాయంతో వారికి పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చారు. అలాగే కేరళ పర్యాటకరంగానికి గుండెకాయవంటి అలెప్పిలో పెద్దఎత్తున పర్యాటక ప్రాజెక్ట్‌లు తీసుకొచ్చారు. పర్యాటకరంగానికే గాక..ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్న అనుమతుల్లేని విల్లాలను కూల్చివేశారు. స్థిరాస్తి వ్యాపారులు రాజకీయంగా ఎంతో ఒత్తిడి తీసుకొచ్చినా ఆయన వెనకడుగు వేయలేదు. కోట్లాది రూపాయల విలువైన అక్రమ కట్టడాలను కూల్చివేశారు. దీంతో ఆయన పేరు మరింత మారుమోగిపోయింది. అవినీతి రహిత సమర్థవంతమైన అధికారిగా ఆయన పేరు తెచ్చుకోవడంతో...ఆయన్ను అలెప్పి నుంచి బదిలీ చేయగా స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. ప్రస్తుతం త్రిశూరు కలెక్టర్‌గా పనిచేస్తున్న కృష్ణతేజ సేవలు వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఇటీవలే ఆయన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు

## సామాన్య కార్యకర్తనే సీఎం అవుతాడు

**మొదటిపేజీ తరువాయి..** గుసగుసలాడుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరు ఎంపిక అవుతారో అన్నదానిపై టీ బీజేపీలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో.. 2028లో బీజేపీ సీఎం అంశంపై ధర్మేంద్రప్రధాన్ వ్యాఖ్యలు మరో సీరియస్ డిస్కషన్‌కు తెరలేపాయి.శంషాబాద్ వేదికగా తెలంగాణ బీజేపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌కి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యారు. మొత్తం 15 తీర్మానాలను ఆమోదించిన కార్యవర్గం నుంచి ఒక్కొక్కరూ తమ అభిప్రాయాలు చెప్పారు. 8 సీట్లలో బీజేపీని గెలిపించిన ప్రజలకు అందరూ ఒకే మాటగా సెల్యూట్ చెప్పారు. అయితే రాష్ట్రంలో పార్టీ బలపడుతుండడం..మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకత వెరసి.. 2028లో తెలంగాణలో బీజేపీదే అధికారం అని అంతా తేల్చారు. ఆ ధీమాకు కొనసాగింపుగా ధర్మేంద్ర ప్రదాన్ చేసిన కామెంట్స్ కొత్త చర్చకు దారి తీశాయి.2028లో బీజేపీ నుంచి ఓ సామాన్య కార్యకర్తే సీఎం అవుతారని ఆయన క్లియర్ కట్‌గా చెప్పేశారు. పార్టీ కోసం పోస్టర్లు అంటించిన ఓ సామన్య కార్యకర్త సీఎం అవుతారన్నారు. ఇదేదో ఫ్లోలో వచ్చిన డైలాగ్ కాదు. సామాన్య కార్యకర్తలను ఉత్సాహపరచానికి పేపర్‌పై రాసుకొచ్చి చెప్పిన మాటలా కూడా లేదు. కావాలంటే నా మాటగా రాసి పెట్టుకోండి అంటూ ఆగి ఆగి చెప్పారు కేంద్రమంత్రి ధర్మేంద్రప్రదాన్.పోస్టర్లు అంటించిన సామాన్య కార్యకర్తే సీఎం అవుతాడంటూ ధర్మేంద్ర ప్రదాన్ వ్యాఖ్యానించడం ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కొత్త చర్చకు దారి తీసింది. కావాలంటే రాసిపెట్టుకోండి అంటూ ధీమాగా చెప్పిన ప్రధాన్ వ్యాఖ్యలపై పార్టీలో సీరియస్‌గానే డిస్కషన్ జరుగుతుంది. మీటింగ్‌లో కావాలనే ఓ సంకేతం, సందేశం ఇచ్చారని కొందరు కార్యకర్తలు అంటున్నారు. ధర్మేంద్ర సందేశం నిజమేనా?.. ఇంతకీ ఎవరా సామాన్య కార్యకర్త అంటూ తెలంగాణ బీజేపీలో ఆసక్తికర చర్చ జరుగుతుంది.

# రెండు జాతీయ పార్టీల మధ్య నలిగిపోతున్న కేసీఆర్

**మొదటిపేజీ తరువాయి..**
పోతే పోండి అన్న ధోరణిలో కేసీఆర్ ఈమధ్యే సమావేశాలు నిర్వహించి ఉన్న లీడర్లకు క్లాసులు తీసుకున్నారు. దొరికిందే ఛాన్స్ అని వరుసబెట్టి నాయకులు జంప్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకోవడం అంత ఈజీ కాదనే వాదన జరుగుతోంది. ఇదే సమయంలో ఫాంహౌస్‌లో కేసీఆర్ కీలక సమావేశాన్ని నిర్వహించారు. కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీ టూర్ ముగించుకుని వచ్చిన వెంటనే కేసీఆర్ సడెన్ మీటింగ్ పెట్టడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కే బెయిల్ రావడం కష్టమైపోయింది. అలాంటిది, కీలక సూత్రధారిగా పేర్కొన్న కవితకు బెయిల్ రావడం అంత ఈజీ పని కాదు. కానీ, కేటీఆర్ మాత్రం కవితను బయటకు తీసుకొస్తామని శపథం చేశారు. కొద్ది రోజుల క్రితం పార్టీ నేతలకు ఇదే చెప్పారు. ఈ క్రమంలోనే ఢిల్లీ ఫ్లైట్ ఎక్కిన ఆయన, హరీష్‌తో కలిసి వారం రోజులు అక్కడే ఉన్నారు. లాయర్లతో అనేక చర్చలు జరిపారు. కవితనూ కలిసి ఓదార్చారు. ఈ టూర్ నేపథ్యంలో రకరకాల ప్రచారాలు జరిగాయి. బీజేపీతో కేటీఆర్, హరీష్ సంప్రదింపులు జరిపినట్టు వార్తలు వచ్చాయి. అయితే, ఈ ప్రపోజల్‌కు కమలనాథులు సరే అన్నారని, కాకపోతే కవితను అప్రూవర్‌గా మారమని కండిషన్ పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే విషయాన్ని నగరానికి వచ్చీ రాగానే కేసీఆర్‌కు కేటీఆర్, హరీష్ వివరించినట్టు మాట్లాడుకుంటున్నారు. ఓవైపు బీఆర్ఎస్ లీడర్లను కాంగ్రెస్ లాగేసుకుంటోంది. ఇంకోవైపు పలు కేసులు వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ మద్దతు ఉంటేనే మనుగడ సాధ్యమనే భావనలోకి కేసీఆర్ వచ్చినట్టుగా రాజకీయ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. అందుకే, పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం నిర్వహించి వారిని ట్యూన్ చేస్తున్నారని అంటున్నారు.



మొత్తంగా కేటీఆర్, హరీష్ ఢిల్లీ టూర్ నేపథ్యంలో కేసీఆర్ తీసుకోబోతున్న నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీజేపీలోకి హరీశ్ రావు తెలంగాణలో నేతలు పార్టీల మార్పులకు సంబంధించి చర్చలు జోరుగా వినిపిస్తున్న విషయం తెలిసిందే. తాజా రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే ఊహించని నేతలు సైతం ఇతర పార్టీలోకి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇటీవలే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కారణాలు ఏవైనా కూడా పార్టీని వీడటంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతున్నది.గతంలో కాంగ్రెస్ ను ఖాళీ చేసేందుకు ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు ఖాళీ అవుతుందా..? ఏందీ అని అనుకుంటున్నారు జనాలు. ఇంకొందరు నేతలేమో బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమంటున్నారు. ఇటీవలే జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో కూడా బీఆర్ఎస్ నేతలు.. అది కూడా పేరు మోసిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్, బీజేపీ పార్టీలోకి వెళ్లారు. అప్పుడు కూడా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చే జరిగింది. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఇప్పటికీ పలువురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. తాజాగా ప్రకాశ్ గౌడ్ కూడా జాయిన్ అయ్యారు. ఈ నేపథ్యంలో మరో అంశం తెరమీదకు వస్తోంది. సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారంటూ పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతుంది. ఈ అంశంపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ కాబోతుందని చెప్పారు. హరీశ్ రావు కూడా పార్టీని వీడబోతున్నారని, బీజేపీలోకి వెళ్లబోతున్నారంటూ ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమంటూ ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. అందువల్ల కేసీఆర్ రాజకీయాలను వదిలేసి ఇంట్లోనే ఉంటే బెటర్ అని ఆయన సలహా ఇచ్చారు.కాగా, చాలా సందర్భాల్లో హరీశ్ రావు పార్టీ మారబోతున్నారంటూ పలువురు నేతలు పేర్కొన్న సందర్భంలో ఆయన స్పందించారు. ఆ నేతల వ్యాఖ్యలను ఖండిరచారు. తాను బ్రతికున్నన్ని రోజులు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని తేల్చిచెప్పారు. పార్టీని విడాల్సి వస్తే తాను రాజకీయాల నుంతి శాశ్వతంగా తప్పుకుంటానంటూ చెప్పుకొచ్చారు. అయితే, రాజగోపాల్ రెడ్డి ఈ విధంగా వ్యాఖ్యలు చేయడంతో భారీగా చర్చ కొనసాగుతుంది. హరీశ్ రావు నిజంగానే పార్టీ మారుతున్నారా..? అంటూ జనాలు చెవులు కొరుక్కుంటున్నారు. చూడాలి మరి రాజగోపాల్ రెడ్డి చెప్పినట్టు హరీశ్ రావు పార్టీ మారబోతున్నారా లేదా అనేది. ఎందుకంటే.. పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఇదే మాదిరిగా పార్టీని మారబోం.. రాజకీయాల్లో ఉన్నన్ని రోజులు బీఆర్ఎస్ లోనే ఉంటామని ఇవాళ చెప్పి.. రేపు మరో పార్టీలో చేరిపోయారు. ఈ పరిస్థితులను పరిశీలించిన ప్రజలు.. హరీశ్ రావు కూడా పార్టీ మారినా ఆశ్చర్యపోనక్కర్లేదు అంటున్నారు.

## మహావికాస్ అఘాడీకి ఎదురుదెబ్బ

**ముంబై ప్రభాత సూర్యుడు**
మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలలో ఎన్డీయే (మహాయుతి) విజయభేరీ మోగించింది. మొత్తం 9 మంది అభ్యర్థులు గెలుపొందగా, జుః నుండి ఒక అభ్యర్థి, కాంగ్రెస్ నుండి ఒకరు విజయం సాధించారు. బీజేపీకి చెందిన ఐదుగురు అభ్యర్థులు యోగేశ్ తిలేకర్, పంకజా ముండే, సదాభౌ ఖోట్, అమిత్ గోర్ఖే, పరిణయ్ ఫుకే విజయం సాధించారు. కృపాల్ త్రిమనే, షిండే గ్రూప్‌నకు చెందిన భావన గవాలీ, అజిత్‌దాదా గ్రూప్‌నకు చెందిన రాజేష్ విటేకర్, శివాజీరావు గార్జే విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ పాల్పడినట్లు భావిస్తున్నారు.మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని 11 స్థానాలకు ఓటింగ్ జరిగింది, సాయంత్రం ఫలితాలు వెలువడ్డాయి. మహాయుతి, మహావికాస్ అఘాడి మధ్య ఎన్నికలు జరిగాయి. మహాయుతి 9 స్థానాల్లో గెలుపొందగా, మహావికాస్ అఘాడి అభ్యర్థులు ఇద్దరు విజయం సాధించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ నిర్వహించగా, సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. 11 శాసనమండలి స్థానాలకు 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మహాయుతి తరపున ఐదుగురు అభ్యర్థులు పంకజా ముండే, యోగేష్ తిల్కర్, పరిణయ్ ఫుకే, అమిత్ గోర్ఖే, సదాభౌలకు బీజేపీ టిక్కెట్లు ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల్లో బీడ్ స్థానం నుంచి పంకజ కొన్ని ఓట్ల తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. కాగా, షిండే వర్గానికి చెందిన శివసేన ఇద్దరు అభ్యర్థులు కృపాల్ తుమానే, భావనా గాల్లీలకు టిక్కెట్లు ఇచ్చింది. అజిత్ పవార్ ఎన్సీపీ నుంచి శివాజీరావు గార్జే, రాజేష్ విటేకర్ పోటీ చేశారు. షెట్కారీ కాంగర్ పార్టీకి చెందిన జయంత్ పాటిల్ ఎన్నికల్లో ఓడిపోయారు. మహావికాస్ అఘాడి తరపున, శివసేన, యుబిటి,




కాంగ్రెస్ ఒక్కో అభ్యర్థిని నిలబెట్టగా, శరద్ పవార్ ఎన్‌సిపి అభ్యర్థిని నిలబెట్టలేదు. భారతీయ షెట్కారీ కమ్‌గర్ పార్టీకి చెందిన జయంత్ పాటిల్‌కు మద్దతు ఇచ్చింది. ప్రజ్ఞా సతవ్‌కు 25 ఓట్లు, మిలింద్ నార్వేకర్‌కు 22 ఓట్లు, జయంత్ పాటిల్‌కు మొత్తం 12 ఓట్లు వచ్చాయి.మొత్తం అసెంబ్లీ స్థానాల సంఖ్య 288. ప్రస్తుతం రాష్ట్రంలో 274 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అటువంటి పరిస్థితిలో శాసనమండలి సభ్యుని ఎన్నికకు కనీసం 23 ఓట్లు అవసరం. మూడు`నాలుగు నెలల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలకు ముందు 11 మంది శాసన మండలి సభ్యుల పదవీకాలం జూలై 27తో ముగియనుంది. శాసనమండలి సభ్యులు విజయ్ గిర్కర్, నిలయ్ నాయక్, రమేశ్ పాటిల్, రాంరావ్ పాటిల్, మహదేవ్ జంకర్, జయంత్ పాటిల్, మనీషా కయాండే, అనిల్ పరబ్, వజాహత్ మిర్జా, పీ సతవ్, అబ్దుల్లా దుర్రానీల పదవీకాలం ముగుస్తోంది.



## నేడు లష్కర్ గూడ గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి రాక


- **సభాస్థలి ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే , కలెక్టర్**

**అబ్దుల్లాపూర్ మెట్ ప్రభాత సూర్యుడు**
సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడ గ్రామానికి రానున్నారు. గౌడ కులస్థులకు భద్రతగా "కాటమయ్య రక్షణ కవచం" లను అందచేస్తారు. తరువాత వారితో కలిసి సహంపక్తి భోజనం చేస్తారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా కల్లు గీత కార్మికులకు భద్రత విషయంలో వారికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో ఏర్పాటు చేసిన భద్రత పరికరాలను అయన పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంకలతో కలిసి లష్కర్ గూడ సభ ఏర్పాట్లను పరిశీలించారు. నియోజికవర్గంలోని కల్లు గీత కార్మకుల సోదరుల భద్రత విషయంలో ప్రజా ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజం నా జీవిత లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడటానికి జీవితాలు త్యాగాలు చేశారు. హరేకృష్ణ గోకుల క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్ఠాత్మక నిర్మాణం జరుగుతోంది. 216 అడుగల ఎత్తున్న ప్రధాన గోపురంతో వెంకటేశ్వరస్వామి, రాధాకృష్ణ దేవాలయం నిర్మిస్తున్నారు. ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రార్థనాలయాలు లేకపోతే**
ఎన్నో నేరాలు, ఘోరాలు జరిగేవి "ఏ మతానికి సంబంధించిన ప్రార్థనాలయాలైనా ఈ భూమిపై లేకపోతే జైళ్లు చాలవు. నేరాలు, ఘోరాలు ఎన్నో జరిగేవి. సైంటిస్టులు, డాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, న్యాయ వ్యవస్థ...ఇలా అందరూ తమ విధులు ప్రారంభించడానికి ముందు రెండు నిమిషాల పాటు దేవున్ని ప్రార్థిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా దేవుడికి ప్రార్థనలు చేశాకే రాకెట్లు నింగిలోకి పంపుతారు. హరేకృష్ణ మూవ్ మెంట్ దేవుని సేవ మాత్రమే కాకుండా మానవ సేవ కూడా చేస్తోంది. యూపీలో వంద ఎకరాల్లో 700 అడుగుల కృష్ణుడు దేవాలయాన్ని ఏర్పాటు చేశారు. కొలనుకొండలో 6.5 ఎకరాల్లో ఇక్కడ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. నేను సాంకేతిక పరిజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాను. 25 ఏళ్లకు మునీదు ఐటీని ప్రమోట్ చేస్తే అన్ని దేశాలకు మన దేశానికి చెందిన వారు వెళ్లారు...వారిలో 30 వాతం మంది తెలుగు వారు ఉన్నారు. నేను ఎప్పుడూ వెంకటేశ్వర స్వామినే నమ్ముతాను. మా కుటుంబ ఆరాధ్య



దైవం వెంకటేశ్వరస్వామి. ప్రతి రోజు రెండు నిమిషాలు దేవున్ని తలుచుకుంటా. 2003లో తిరుపతిలో 23 క్లేమోర్ మైన్స్ పేలినప్పుడు నాకు ప్రాణభిక్ష పెట్టింది వెంకటేశ్వరస్వామే. మరింత శక్తి, సామర్థ్యాన్ని ఇవ్వాలని, దేశంలో తెలుగువారు నెంబర్ వన్ జాతిగా ఉండేలా దీవించాలని కోరుకుంటా. పేదరికం లేని సమాజం మనందరి బాధ్యత కావాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

మంచి చేసే వారికి స్పీడ్ బ్రేకర్లు ఉండవు...సహకారం అందిస్తాం

"అక్షయపాత్ర యాజమాన్యాన్ని కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. మధుపండిత్ దాస్ నేతృత్వంలో అక్షయపాత్రను విజయవంతంగా నడిపిస్తున్నారు. శ్రీకృష్ణుడి ఆలయం ఉన్న 10 కి.మీ పరిధిలో ఎవరూ ఆకలితో ఉండకూడదన్న ఆలోచనతో లాలా ప్రభుపాద స్ఫూర్తితో అక్షయపాత్రను ప్రారంభించారు. 23 ఏళ్లలో 400 కోట్లమందికి భోజనం పెట్టారు. వివిధ రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నారు. 22 లక్షల మందికి ప్రతి రోజూ అక్షయపాత్ర ద్వారా ఆహారం అందిస్తున్నారు. కృష్ణాపుష్కరాల సమయంలో 3 లక్షల మందికి భోజనం అందించారు. అన్నా క్యాంటీన్ కు భోజన సరఫరా కూడా గతంలో అక్షయపాత్రకే అప్పగించాను. భోజన నాణ్యతలో ఒక్క చిన్న ఫిర్యాదు లేకుండా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేశారు. 203 అన్న క్యాంటీన్లు నాడు నిర్వహించాం. కానీ గడిచిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసింది. త్వరలోనే అన్న క్యాంటీన్లు పున:ప్రారంభిస్తాం. ఎన్టీఆర్ తిరుపతిలో అన్నదానం ప్రారంభించారు. దాతలకు దేశంలో కొదవలేదు..నమ్మకం అనే వ్యవస్థ ఉండాలి. అక్షయపాత్ర ఆధునిక వసతులతో కిచెన్ ను నడిపిస్తోంది. ప్రజల నమ్మకం, భగవంతుడు ఆశీస్సులు హరేకృష్ణ గోకులం వారికి తప్పకుండా ఉంటాయి. పెనుకొండలో లక్ష్మీనరసింహా స్వామి 108 అడుగుల విగ్రహాన్ని ఏకశిలా రూపంలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు..దానికి కూడా గత ప్రభుత్వం అడ్డుపడిరది. మంచికి వచ్చే ఐదేళ్లు స్పీడ్ బ్రేకర్లు ఉండవు.. మంచి చేసే వారికి సహకరిస్తాం. ప్రపంచంలో ఎక్కడా లేని కుటుంబ వ్యవస్థ మన దేశంలో ఉంది. కుటుంబ వ్యవస్థ మనకు అన్ని విధాలా అండగా, రక్షణగా ఉంటుంది. తరతరాలుగా వస్తున్న వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. హరేకృష్ణ గోకులం, ఇస్కాన్ కు మా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండి, సహకరిస్తుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు. కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలికాళ్లకు దండం పెట్టె సంస్కృతి వీడాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం నాడు టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో అయన మాట్లాడుతూ ఎవరైనా నా కాళ్లకు దండం పెడితే, వారి కాళ్లకు నేను దండం పెడుతా. ఇవాళ్టి నుంచి నా కాళ్లకు దండం పెట్టే విధానానికి పుల్స్టాప్ పెడుతున్నానని అన్నారు. తల్లిదండ్రులు, భగవంతుడు కాళ్లకు దండం పెట్టాలి తప్ప నాయకులకు కాదని అయన అన్నారు. నాయకుల కాళ్లకు దండం పెట్టి ఎవరూ తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దు. నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టొద్దనే సంస్కృతి నా నుంచే ప్రారంభిస్తున్నానని అన్నారు.

RNI: TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# బెడిసికొడుతున్న కాంగ్రెస్ వ్యూహం

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** తెలంగాణ కాంగ్రెస్ పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కాంగ్రెస్ లో చేర్చుకొని ప్రతిపక్షాన్ని వీక్ చేయడం.. ఎట్ ది సేమ్ టైం.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యుల వ్యూహం బెడిసికొడుతున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆకర్షించి ప్రభుత్వాన్ని సుస్థిరం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తుండగా, కొంతమంది కాంగ్రెస్ నేతలు? వలస ఎమ్మెల్యేలతో కలవకుండా పార్టీని మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ఇప్పటివరకు ఏడుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటే ఆయా నియోజకవర్గాల్లో అప్పటికే ఉన్న నేతలు కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో దూరంగా ఉంటుండటంతో పార్టీ రెండు వర్గాలుగా విడిపోతోందని టాక్ వినిపిస్తోంది.ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలను చేర్చుకోడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నేతలు వారితో అస్సలు కలిసేందుకు ఇష్టపడటం లేదని చెబుతున్నారు. తమ రాజకీయ ప్రత్యర్థులను కాంగ్రెస్‌లో చేర్చుకుని, తమకు సరైన గౌరవం ఇవ్వడం లేదని ఎక్కువమంది మదనపడుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ సమస్య దాదాపు ప్రతినియోజకవర్గంలోనూ కనిపిస్తుండటంతో పాత, కొత్త నేతల మధ్య సమన్వయం కాంగ్రెస్ పెద్దలకు తలనొప్పిగా మారిందంటున్నారు.హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోగా, తొలుత ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్‌ను ఆకర్షించి పార్టీలోకి ఆహ్వానించారు. కానీ, నాగేందర్‌కు ప్రత్యర్థిగా కాంగ్రెస్ తరపున పోటీ చేసిన విజయారెడ్డి మాత్రం దానం చేరికను సహించలేకపోతున్నారు. దానం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని దాదాపు నాలుగైదు నెలలు కావస్తున్నా, విజయారెడ్డితో సయోధ్య కుదరడం లేదంటున్నారు. దానం నాగేందర్ రాకను వ్యతిరేకిస్తూ.. పి.విజయారెడ్డి అనుచరులు ఏకంగా గాంధీభవన్‌లో నిరసనకు దిగారు. అయినా ఈ ఇద్దరి మధ్య రాజీ కుదర్చడంలో కాంగ్రెస్ నాయకత్వం పెద్దగా దృష్టి పెట్టినట్లు లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఖైరతాబాద్‌కు చెందిన ఈ ఇద్దరూ ఇప్పటివరకు ఒకరి ముఖాలు ఒకరు చూసుకోలేని పరిస్థితి ఏర్పడిరది.ఇక స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేరిక విషయంలోనూ ఇదే సీన్ కనిపించింది. కడియం శ్రీహరికి ప్రత్యర్థిగా పోటీ చేసిన కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఇందిర? కడియంతో ఎడమొహం పెడమొహంగానే వ్యవహరిస్తున్నారు. కడియం చేరికను ఇందిర వర్గం తీవ్రంగా వ్యతిరేకించిన విషయం తెలిసిందే. అదే విధంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం చేరికను ఆయనపై ఓడిన ఏనుగు రవీందర్ రెడ్డితో పాటు స్థానిక కాంగ్రెస్ క్యాడర్ ఇప్పటికీ జీర్ణించుకోవడం లేదని టాక్ నడుస్తోంది. ఇక జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేరిన తర్వాత జరిగిన రచ్చ అంతా ఇంతా కాదు. ఎప్పుడూ లాస్ట్ చాన్స్ అంటూ ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.. తన స్థానంలో మరొకరు నియోజకవర్గానికి రావడాన్ని ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. ఏకంగా ఢిల్లీ స్థాయిలో నిరసనకు దిగడమే కాకుండా, తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటూ హైకమాండ్ కే హెచ్చరికలు పంపారు. కాంగ్రెస్ పెద్దలు సర్ది చెప్పడంతో జీవన్‌రెడ్డి మెత్తపడినా, ఎమ్మెల్యే సంజయ్‌తో చేతులు కలిపే విషయంలో మాత్రం ససేమిరా అంటున్నారు. గద్వాలలో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన సరిత తిరుపతయ్యతోపాటు ఆమె అనుచరులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాకను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సరితకు నచ్చజెప్పినా ఆమె అనుచరులు వినలేదు. ఇలా దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ సమస్యలు ఉన్నాయని పాత, కొత్త కాంగ్రెస్ అంటూ విభజన రేఖ గీసుకుని క్యాడర్ గ్యాప్ మెయింటైన్ చేస్తోందని అంటున్నారు. దీని వల్ల కాంగ్రెస్ మరింత బలపడాలనే ప్లాన్ బెడిసికొట్టే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు విశ్లేషకులు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్న నేతల విషయంలో పార్టీ పెద్దలు ముందుగానే మాట్లాడి పాత క్యాడర్‌ను ఒప్పిస్తే ఇలాంటి సమస్య ఎదురయ్యేది కాదంటున్నారు. సమస్యలు వచ్చిన నియోజకవర్గాల్లో ఎక్కువ రాత్రికి రాత్రి నిర్ణయం తీసుకున్నవే కావడంతో రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ గ్యాప్ అనేది నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్ పంచాయతీతో మరింత ముదిరే అవకాశాలే ఉన్నాయని కేడర్ భావిస్తోంది.

## ఐఏఎస్ పూజాను సర్వీస్ నుంచి తొలగింపు ?




**ముంబై ప్రభాత సూర్యుడు**
ట్రెయినీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ వ్యవహారంలో కొత్త విషయాలు వెలుగులో చూస్తున్నాయి. పూజా ఖేద్కర్ కుటుంబసభ్యులు కూడా గతంలో అనేక అక్రమాలకు పాల్పడినట్టు తెలుస్తోంది. ఆమె తల్లి మనోరమ గతంలో అనేక అరాచకాలకు పాల్పడిన విషయాలు బయటకొచ్చాయి. మనోరమ తల్లి గతంలో ఓ వ్యక్తిని తుపాకీతో బెదిరించిన వీడియోలు అందరినీ షాక్‌కు గురిచేసేలా ఉన్నాయి. కొందరు గ్రామస్థులను మనోరమ చిన్న రివాల్వర్‌తో బెదిరించారు. వీడియోల్లో ఈ విషయం స్పష్టంగా కనిపించింది. చేతిలో తుపాకీ పట్టుకొని గ్రామస్థుల దగ్గరకు వెళ్లిన పూజా ఖేద్కర్ తల్లి.. వారితో దురుసుగా వ్యవహరించింది. తన పేరిట ఆ భూమి పత్రాలు ఉన్నాయని మనోరమ వాదించింది.తనకు రూల్స్ చెప్పొద్దని వారికి రైతులకు వార్నింగ్ కూడా ఇచ్చింది. పూజ తండ్రి, మనోరమ భర్త దిలీప్ రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్. ఆయన భారీగా ఆస్తులు కూడబెట్టారు. పుణే జిల్లాలో ముల్షీ తాలూకాలో 25 ఎకరాలు సంపాదించారు. పక్కనే ఉన్న రైతుల భూములను ఆక్రమించేందుకు వారి కుటుంబం ప్రయత్నించినట్టు ఆరోపణలు ఉన్నాయి. వారి దౌర్జన్యాలను రైతులు ప్రతిఘటించడంతో దిలీప్ భార్య మనోరమ కొందరిని వెంటబెట్టుకుని తుపాకీతో రైతులను బెదిరించారు. ఈ విషయంపై రైతులు పుణెలోని పౌడ్ పోలీస్‌స్టేషన్‌లో దిలీప్ కుటుంబంపై ఫిర్యాదు చేశారు.పుణేలో అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉద్యోగంలో చేరకముందే తనకు ఎన్నో సౌకర్యాలు కావాలని పూజా డిమాండ్ చేయడంతో వివాదం చెలరేగింది. తన ప్రైవేట్ ఆడి కారుకు రెడ్`బ్లూ బీకన్ లైట్లు, వీఐపీ నంబర్‌ప్లేటు పెట్టారు. మహారాష్ట్ర ప్రభుత్వం అనే స్టిక్కర్ అమర్చారు. తనకు ప్రత్యేక వసతి సౌకర్యాలు కల్పించాలని, తగినంత సిబ్బందితోపాటు ఓ కానిస్టేబుల్‌తో అధికారిక ఛాంబర్‌ను కేటాయించాలని పట్టుబట్టారు. అధికారులకు ఆమె పంపించిన వాట్సాప్ సందేశాలు బయటపడ్డాయి. ఉద్యోగం కోసం ఓబీసీ సర్టిఫికేట్‌తో పాటు కంటి సమస్యకు సంబంధించి తప్పుడు పత్రాలు సమర్పించినట్టు ఆరోపణలు వచ్చాయి. నకిలీ అంగవైకల్యం సర్టిఫికేట్‌తో ఆమె ఉద్యోగం పొందారా ? అన్న విషయంపై కూడా సందేహాలు కలుగుతున్నాయి. సివిల్స్‌లో 841 ర్యాంక్ వచ్చినప్పటికి ఓబీసీ సర్టిఫికేట్ తోనే ఆమె ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. పూజా తండ్రి మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నతాధికారిగా పనిచేసి రిటైర్ అయ్యారు. క్రిమీలేయర్ కిందకు రావడంతో ఆమెకు ఓబీసీ రిజర్వేషన్ వర్తించదన్న వాదన కూడా ఉంది. పూజా ఓబీసీ సర్టిఫికేట్ పై ఐఏఎస్ అకాడమీ దర్యాప్తు చేపట్టింది. పూజా ఖేద్కర్ వ్యవహారంపై ప్రధాని కార్యాలయం ఇప్పటికే దర్యాప్తుకు ఆదేశించింది. ఒక సభ్యుడితో ఏర్పాటుచేసిన ఈ కమిటీ రెండు వారాల్లో నివేదిక ఇవ్వనుంది. ఇందులో పూజా ఖేద్కర్ అవకతవకలకు పాల్పడినట్టు తేలితే.. ఆమెను విధుల నుంచి తొలగించే అవకాశం ఉంది.మరోవైపు తమ ఇంటి సమీపంలో ఉన్న ఫుట్ పాత్‌ను పూజా ఖేద్కర్ ఆక్రమించిందనే ఆరోపణలపై పుణే మున్సిపల్ అధికారులు స్పందించారు. ఆక్రమణలు నిజమే అని తేలడంతో వాటిని తొలగించాలని నిర్ణయించారు. జేసీబీలను తరలించి వాటిని కూల్చే ప్రక్రియను మొదలుపెట్టారు.



## నూతన బస్సులను ప్రారంభించిన కోమటి రెడ్డి, పొన్నం

**మొదటిపేజీ తరువాయి..**
హైదరాబాద్ కి ఏసీ బస్సులు నడిపిస్తాం. అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు బస్సులు నడిపిస్తాం. ప్రభుత్వ సహకారంతో లక్షల మంది ప్రయాణికులు రోజు ప్రయాణం చేస్తున్నారు. సురక్షితంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసి గమ్య స్థానాలకు చేరుస్తుంది. అన్న రోడ్లు, భవనాలు మంత్రి గా నేను, రవాణా మంత్రులుగా కలిసి సమన్వయం తో పని చేస్తున్నాం. ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి, ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. గతంలో నిర్వీర్యం చేయబడ్డ ఆర్టీసి నీ రక్షించుకుని ప్రజల ప్రయాణానికి ఉపయోగపడే ఆర్టీసి బస్సులను, బస్ స్టాండ్ లను పునరుద్ధరిస్తామని. నార్కెట్ పల్లి డిపో పూర్వవైభవం తెస్తాం. నల్గొండ నుండి తిరుపతి కి త్వరలోనే బస్సు ప్రారంభిస్తామని అన్నారు.

## ఫెయిల్యూర్ మార్క్ తో గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి



**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**
తెలంగాణలో మోస్ట్ పవర్ ఫుల్ పదవి, మోస్ట్ గ్లామరస్ పదవి అంటూ ఏదైనా ఉందంటే అది.. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ మేయర్ పదవే ! హైదరాబాద్ మేయర్‌కు ఉండే పవర్ అట్లాంటిదిట్లాంది కాదు. కోట్ల రూపాయల టర్నోవర్. వేల మంది ఉద్యోగులు, కోట్లాది జనాభాకు సేవ చేసే అవకాశం మేయర్ పదవికి ఉంటుంది. అలాంటి పదవిలో ఉన్న ప్రస్తుత మేయర్ గద్వాల విజయలక్ష్మి, తన పదవితో సంతృప్తి చెందలేక పోతున్నారంటున్నారు. సీనియర్ నేత కేకే కుమార్తెగా రాజకీయాల్లోకి వచ్చిన విజయలక్ష్మి గ్రేటర్ మేయర్‌గా మూడేళ్ల క్రితం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కానీ, ఇప్పటివరకు పాలనలో తన మార్క్ చూపలేకపోతున్నారు. బాధ్యతలు చేపట్టి మూడేళ్లైనా ఇప్పటికీ కార్పొరేషన్ పాలనపై పట్టు సాధించలేక పోతున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు మేయర్ విజయలక్ష్మి. రాజకీయంగా కాకలు తీరిన కేకే వారసురాలిగా మేయర్ విజయలక్ష్మి పాలనపై తన మార్కు చూపలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. మూడేళ్లుగా మేయర్‌గా ఉన్నా, ఆమె విధి నిర్వహణపై వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. అంతకు ముందు మేయర్‌గా ఉన్న బొంతు రామ్మోహన్ ప్రతి పనిలోనూ తనదైన శైలిలో దూకుడు చూపేవారు. అయితే ఆ తర్వాత మేయర్‌గా వచ్చిన విజయలక్ష్మి మాత్రం కార్పొరేషన్ సమావేశాలు నిర్వహించడం తప్ప తన మార్క్ చూపలేకపోయారు. బీఆర్ఎస్ తరపున మేయర్‌గా ఎన్నికైన విజయలక్ష్మి అధికారం మారిన వెంటనే కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఇప్పుడు సాధారణ సమావేశాలు నిర్వహించడం కూడా మేయర్‌కు సవాల్‌గా మారిపోయింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి సమావేశ నిర్వహణకు సైతం ఆటంకాలే ఎదురౌతున్నాయి. దీంతో ప్రతివారం నిర్వహించాల్సిన స్టాండింగ్ కమిటీ, ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశాలపైనా మేయర్ పెద్దగా దృష్టి పెట్టడం లేదంటున్నారు. ప్రపంచంలోనే బెస్ట్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని ప్రభుత్వాలు ప్రతిపాదనలు సిద్ధం చేస్తుంటే, ఆ ప్రతిపాదనలను సాకారం చేయాల్సిన మేయర్ కు మాత్రం అన్నీ ఆటంకాలే ఎదురవుతున్నాయి.ఈ మూడేళ్లలో ఆమె నగరంలో పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఘటన ఒక్కటీ లేదని గతంలో కాంగ్రెస్, బీజేపీలు విమర్శిస్తే, ఇప్పుడావంతు బీఆర్ఎస్, బీజేపీలు తీసుకుంటున్నాయి. కేవలం అధికారులపై ఆధారపడటం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారమవడం లేదంటున్నారు విపక్ష సభ్యులు. పైగా మేయర్ మాట్లాడే విధానం వివాదాస్పద మవుతుండటంతో రోజురోజుకు శత్రువులను పెంచుకుంటున్నారనే టాక్ ఎక్కువగా ఉంది. చివరకు కార్పొరేటర్లను సైతం ఆఫ్ట్రాల్ అంటూ మాట్లాడిన అంశం చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడూ అధికార పార్టీలో ఉండే మేయర్ నగరాభివృద్ధికి చేసిందేమీ లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడంలో విఫలమతున్నారని అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ 6 వేల 500 కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయింది. రుణాలకు వడ్డీ కింద ప్రతిరోజూ కోటిన్నర రూపాయలు చెల్లిస్తున్నారు. ఇంతటి ఆర్థిక భారంలో ఉన్న కార్పొరేషన్‌ను గట్టెక్కించాల్సిన బాధ్యతనూ మేయర్ విస్మరించారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో బీఆర్ఎస్ లో ఉన్న మేయర్ అప్పటి ప్రభుత్వం తనకు స్వేచ్ఛ ఇవ్వలేదని రెండున్నరేళ్లు గడిపేశారని., ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో చేరి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని ఆశిస్తే.. ఇప్పుడూ తీరు మారే పరిస్థితులు కనపించడం లేదనే టాక్ నడుస్తోంది.

## ఎమ్మెల్యేలను బీజేపీలో అందుకే చేర్చుకోవడంలేదు రఘునందన్ షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై మెదక్ ఎంపీ రఘునందనరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏడు నెలల్లో గులాబీ రంగు మూడు వర్ణాలు అయింది తప్ప, పాలనలో మార్పు లేదని విమర్శించారు. రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతోన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ కు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పదవికి రాజీనామా చేస్తేనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీజేపీలో చేర్చుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీలో చేరటానికి చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ కార్యాలయంలో మీడియాతో రఘునందన్ మాట్లాడుతూ. ఉప ఎన్నికకు సిద్ధంగా ఉంటేనే చేర్చుకుంటామని టచ్‌లో ఉన్న ఎమ్మెల్యేలకు చెప్పామని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను అరెస్ట్ చేయటానికి రేవంత్ సర్కార్ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడిన సంబంధిత మంత్రులను అరెస్ట్ చేయటానికి మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శలు చేశారు. ఏడు నెలల్లో,ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్, యూ ట్యాక్స్ రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. ఎన్నికల హామీ మేరకు వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతు భరోసా కోసం పోరాటం చేయాలని కార్యవర్గ సమావేశాల్లో తీర్మానించామని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండాలని నిర్ణయించామని చెప్పారు. నిరుద్యోగులపై ప్రతిపక్షంలో ఒకమాట.. అధికారంలో వచ్చాక మరోమాట కాంగ్రెస్ మాట్లాడుతోందని చెప్పుకొచ్చారు. ఓటమి భయంతోనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తోందని చెప్పారు. నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతికి రూ.4,116 లేవు కానీ. సీఎం రేవంత్ రూ. 4 లక్షలు నెల జీతం తీసుకుంటున్నాడని చెప్పారు. దేశంలో ఎక్కువ నెల జీతం రేవంత్ తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వలేదని ఎంపీ రఘునందనరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## 46 ఏళ్ల తర్వాత తెరవనున్న రత్నభాండార్

ఒడిశాలోని పూరీ శ్రీక్షేత్ర రత్న భాండాగారం ఓ అద్భుతమైన ఖజానా. జగన్నాథుని వెలకట్టలేని విలువైన ఆభరణాలను ఐదు చెక్కపెట్టెల్లో ఉంచి, రహస్య గదిలో భద్రపరిచారు. పూర్వం అప్పుడప్పుడు దానిని తెరిచి సంపద లెక్కించేవారు. 1978 తర్వాత దానిని తెరవలేదు. దీంతో ఆ భాండాగారంపై ఎన్నో వివాదాలు కొనసాగాయి. అసలు రత్న భాండాగారం తాళం ఏమైందనే అంశమే మొన్నటి ఎన్నికల్లో అంశమైంది. చివరకు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూరీ జగన్నాథ ఆలయంలోని ఖజానాను తెరవాలని నిర్ణయించారు. దాదాపు 46 ఏళ్ల తర్వాత ఈ నెల 14న పూరీ జగన్నాథుని ఆలయంలోని భాండాగారాన్ని తెరవనున్నారు. ఆభరణాల లెక్కింపుతో పాటు అవసరమైన రిపేర్లు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కమిటీ భాండాగారాన్ని తెరవాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. ఈనెల 14న భాండాగారం తెరిచేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ కమిటీలోని 16 మంది సభ్యులు తీర్మానం చేశారు. భాండాగారం తెరవడంతో పాటు సంపద లెక్కింపు, ఆభరణాల భద్రతపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది కమిటీ.భాండాగారం తాళం విషయంలో ఉన్న వివాదంపై కూడా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసింది జస్టిస్ బిశ్వనాత్ రథ్ కమిటీ భాండాగారం డూప్లికేట్ తాళపుచెవి కలెక్టరేట్‌లోని ట్రెజరీలో ఉందని., దాంతో తెరుచుకోకపోతే తాళం పగలగొట్టి తలుపులు తెరుస్తామంటున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో లెక్కింపు చేపట్టనున్నారు. అయితే ఈ లెక్కింపు ఎప్పటిలోపు పూర్తి అవుతుందో అప్పుడే చెప్పలేం అంటోంది జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కమిటీ. నగల లెక్కింపు కంప్లీట్ అయ్యే వరకు కమిటీ సభ్యులందరూ శాకాహారం తింటూ, నియమ నిష్టలతో ఉంటారు. జగన్నాథుడి వజ్ర, వైఢూర్యాలు, గోమేధిక, పుష్యరాగాలు, కెంపులు, రత్నాలు, స్వర్ణాభరణాలు, వెండి ఇతర బరువు, నాణ్యత పరిశీలించడానికి నిపుణులు అవసరం. జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కమిటీ సభ్యులు కేవలం ఆభరణాల లెక్కింపును మాత్రమే పర్యవేక్షిస్తారు. రత్న భాండాగారంలోనే నగల లెక్కింపు సాధ్యం కాదంటున్నారు అధికారులు. ఈ సంపదను మరో చోటికి తరలించి పటిష్ఠ భద్రత మధ్య లెక్కించే అవకాశం ఉంది. సీసీ కెమెరాలు, ప్రత్యేక పోలీసు బలగాల సమక్షంలో లెక్కింపు, నాణ్యతను పరిశీలించనున్నారు. గట్టి భద్రత మధ్య లెక్కింపు జరగనుంది. మరోవైపు రత్న భాండాగారం రిపేర్ల కోసం మరో కమిటీ అవసరమని జస్టిస్ రథ్ కమిటీ అభిప్రాయపడిరది.పూరీ జగన్నాథుని ఆభరణాలను ఐదు చెక్కపెట్టెల్లో ఉంచి, రహస్య గదిలో భద్రపరిచారు. పూర్వం మూడేళ్లు లేదా ఐదేళ్లకోసారి ఈ గది తలుపులు తెరిచి సంపద లెక్కించేవారు. చివరిసారిగా 1978లో లెక్కించగా, 70 రోజులు పట్టింది. అప్పట్లో కొన్ని నగలను వదిలేయడంతో సందేహాలున్నాయి. ఈ నేపథ్యంలో హైకోర్టులో దాఖలైన పిటిషన్‌ను విచారణ జరిపిన న్యాయస్థానం భాండాగారం తెరిచి సంపద లెక్కించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు కూడా దీన్ని సమర్థించింది. రహస్య గదుల్లోకి వర్షపు నీరు లీకై గోడలు బీటలు వారుతుండటంతో రిపేర్లు చేయాలని కోర్టులు 2018 లోనే పురావస్తు శాఖను ఆదేశించాయి. కానీ ముందడుగు పడలేదు. దీన్ని మొన్నటి ఎన్నికల్లో బీజేపీ ప్రచారాస్త్రంగా చేసుకుంది. తాము అధికారంలోకి వస్తే భాండాగారం తెరిపిస్తామన్న హామీకి కట్టుబడి, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బిశ్వనాథ్ రథ్ అధ్యక్షతన 16 మందితో కమిటీ వేసింది. కమిటీ ఇప్పుడు రత్న భాండాగారాన్ని తెరవనుంది.

## హోంగార్డు ఆత్మహత్య



**నిజామాబాద్ ప్రభాత సూర్యుడు**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైలు కిందపడి హోంగార్డ్ ఆత్మహత్య చేసుకోవడం చర్చనీ యాంశమైంది. శనివారం ఉదయం రోజు వారిగా డ్యూటీ కి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే ఎస్సై కథనం ప్రకారం.. నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతానికి చెందిన గుమ్మడి దార్ల సంపత్ కుమార్ (43) హోంగార్డుగా విధులు నిర్వ ర్తిస్తున్నాడు. గత కొన్ని రోజుల నుంచి విధులకు హాజరు కాలేదు. ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున తాగుడికి బానిసై అప్పుల బాధతో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి భార్య తెలిపినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఒడిషాలో రోడ్డు ప్రమాదం



**- పాతబస్తి వాసులు ముగ్గురు మృతి**
**- పలువురికి గాయాలు**

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**
పుణ్యక్షేత్రాల దర్శనం కోసం కు 13 రోజుల టూర్ కు ఈ నెల 8తేదీ ఛత్రినాక ప్రాంతం నుండి 23 మంది బయలుదేరారు. శుక్రవారం పూరి దర్శనము చేసుకొని అక్కడి నుండి బయల్దేరి కోణార్క్ వెళ్తున్నప్పుడు శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదం గురించి చత్రినాకా లోకి కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చింది. ఉదయ్ సింగ్, క్రాంతి బాయ్, ఉప్పలయ్యలను మృతి చెందారు. మిగతా వారికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను బరిపద్ద మయూర్ బంజ్ ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/ HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215

# కేటీఆర్ తీరుపై ఓయూలో విద్యార్థుల నిరసన

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**
కేటీఆర్ తీరును నిరసిస్తూ ఓయూలో టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసనకు దిగారు.వారిని పోలీసులు అరెస్ట్ చేసారు. కేటీఆర్ నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నాడని వారు ఆరోపించారు. ఉద్యోగాలను అడ్డుకుంటున్నాడని కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసే ప్రయత్నం చేసారు. నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేసారు పోలీసులు.



# అనారోగ్యంతో మృతి చెందిన పోలీస్ జాగిలం ట్యాంగో

**పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల ప్రభాత సూర్యుడు**
రాజన్న సిరిసిల్ల జిల్లా హెడ్ క్వార్టర్ లో గత 8 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జర్మన్ షెఫర్డ్ సంతతికి చెందిన పోలీస్ జాగిలం ట్యాంగో అనారోగ్యంతో మరణించినది. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ అధికారులు, పోలీస్ జాగిలం హ్యాండ్లర్ లక్ష్మణ్ తో కలసి ట్యాంగోపై పుష్పగుచ్ఛాలు వేసి ఘనంగా నివాళులర్పించి ట్యాంగో సేవలు మరువలేనివని సంతాపాన్ని వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ ఎస్పీ అఖిల్ మహాజన్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ట్యాంగో గత 8 సంవత్సరాల నుండి జిల్లాలో 15 హత్య కేసులలో,84 దొంగతనాలలో మొత్తంగా 99 కేసులలో నిందుతులను , గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించి విధులు నిర్వహించదని కొనియాడారు. 2017 సంవత్సరంలో ట్యాంగో తన హ్యాండ్లర్ లక్ష్మణ్ తో పాటుగా ఎనిమిది నెలల పాటు మొయినాబాద్ నందు బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించగా జిల్లాలో 8 సంవత్సరాలుగా సేవలందించిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్, రాజా హ్యాండ్లర్ లక్ష్మణ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు సాయం

**కమాన్ పూర్ ప్రభాత సూర్యుడు** మండల కేంద్రంలోని రాంనగర్ కు చెందిన మట్ట గోపాల్, పెంచికల్ పేటలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన ఇరుగురాల లక్ష్మిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ ద్వారా మట్ట గోపాల్ కుటుంబానికి 50 కిలోలు, లక్ష్మి కుటుంబానికి 25 కిలోల బియ్యం, అలాగే కమాన్ పూర్ లోని కేశవనగర్ కు చెందిన తోటపల్లి భూమయ్య గొంతు కాన్సర్ తో భాధ పడుతున్న బాధితుడికి నెలకు సరిపడా బియ్యంతో పాటు కిరాణా సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు జంగపల్లి లక్ష్మణ్, గెల్లు లింగయ్య, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్ తో పాటు జంగపల్లి శ్రీను, జంగపల్లి రవి, జంగపల్లి తిరుపతి, కర్ణం సంతోష్, నీలి రాజయ్య, మట్ట నర్సయ్య, గర్రెపల్లి వెంకన్న, సాంబమూర్తి మరియు కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 21న సికింద్రాబాద్ బోనాలు

**- మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**సికింద్రాబాద్ ప్రభాత సూర్యుడు**
సికింద్రాబాద్ లోని మహంకాళి ఆలయాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ శనివారం అధికారులతో కలిసి పర్యటించారు. తలసాని మాట్లాడుతూ.. ఈ నెల 21న బోనాలు, 22 న రంగం (భవిష్యవాణి) జరుగుతాయి. అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాదిమంది భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేసాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పండుగగా కేసీఆర్ ప్రకటించారు. దాంతో దేశ వ్యాప్తంగా బోనాల ఉత్సవాల విశిష్టత మరింత పెరిగింది. అందరి భాగస్వామ్యం తో అత్యంత ఘనంగా బోనాల ఉత్సవాలు. జరుగుతాయని అన్నారు.

# అక్రమకేసులు ఎత్తివేస్తాం

**- ఏపీ సీఎం చంద్రబాబు**

**విజయవాడ ప్రభాత సూర్యుడు**
వైఎస్ఆర్‌సీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలపై నమోదైన తప్పుడు కేసులను ఎత్తివేయడానికి అవసరమైన చర్యలను చంద్రబాబు ప్రారంభించారు. తెలుదేశం పార్టీ ఆఫీసులో పార్టీ నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఐదేళ్ల కాలంలో కేసులను ఎదుర్కొని ఎంతో మంది పార్టీ కోసం పోరాటం చేశారని వారందరిపై వీలైనంత త్వరగా కేసులు ఎత్తివేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కోసం ఏం చేయాలో పార్టీ నేతలకు సూచించారు. నియోజకవర్గాల వారీగా కార్యకర్తలపై నమోదైన కేసుల వివరాలను ప్రత్యేక ఫార్మాట్ లో వివరించి .. పార్టీ కార్యాలయానికి పంపించాలని సూచించారు. అలాగే వైసీపీ కార్యకర్తలు దాడులు చేసినప్పుడు .. సరిగా స్పందించని పోలీసులు, ఇతర అధికారుల సమాచారం కూడా పంపాలని అన్నారు, అందరిపై చట్ట ప్రకారమే చర్యలు తీసుకుందామని భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చేశాం అనే ఆలసత్వం పార్టీ నేతలు వీడాలని.. మంత్రులు కూడా పార్టీ ఆఫీసుకు రావాలన్నారు. రోజూ ఒక



రిద్దరు మంత్రులు అయినా పార్టీ కార్యలయానికి రావాలని సూచించారు. పార్టీ క్యాడర్ కు అందుబాటులో ఉండాలని.. వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించాలన్నారు. మంత్రులు కార్యాలయాలకు వచ్చే బాధ్యతను ఇంచార్జులు తీసుకోవాలని సూచించారు. మంత్రులు పార్టీ ఆఫీసుకు వచ్చి కార్యకర్తలకు అందుబాటులో ఉండటం కూడా సేవేనని స్పష్టం చేశారు.ప్రజల నుంచి వినతులు, విజ్ఞాపనలు స్వీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలన్న ఇందుకోసం ఓ ప్రత్యేక కమిటీ కూడా ఏర్పాటు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. పార్టీ నేతలు ఎవ్వరూ వ్యక్తిగత దాడులకు, కక్షసాధింపులకు దిగొద్దని వైసీపీ చేసిన తప్పులే మనం చేస్తే... వారికీ మనకూ తేడా ఉండదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని చట్టపరంగానే శిక్షిద్దామన్నారు. పార్టీ కోసం కష్టపడే నాయకులకు పదవులు ఇచ్చే ఏర్పాట్లు చేశామని.. సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన నేతల సమాచారాన్ని పార్టీ ఆఫీసుకు ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. ఐదేళ్ల పాటు పార్టీ కోసం కష్టపడిన వారిని విస్మరించబోమని.. అందరికీ అన్ని రకాల అవకాశాలు కల్పిస్తామన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్‌జ్‌లు, జిల్లా అధ్యక్షులతో, పార్లమెంట్ కోఆర్డినేటర్, నియోజకవర్గ పరిశీలకుడితో పాటు ఐవీఆర్ఎస్ ద్వారానూ సమాచార సేకరణ చేస్తున్నామన్నారు. నివేదికలు త్వరగా పంపాలని ఆదేశించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. నారా లోకే,? కూడా పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని..సమస్యలను పరిష్కరించే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు దూరాభారం నుంచి రావొద్దని నారా లోకేష్ సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో హోం గార్డు మృతి



**వరంగల్ ప్రభాత సూర్యుడు**
వరంగల్ జిల్లాలో ఈరోజు ఉదయం జరిగిన రోడ్డు ప్ర మా దం లో హోంగార్డు మృతి చెందాడు. రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత మృతదేహం పై నుండి వాహనాలు వెళ్లడంతో హోంగార్డు సుధాకర్ శరీరం నుజ్జునుజ్జయ్యింది. వరంగల్‌ఖమ్మం జాతీయ రహదారి సమీపంలోని జ్యోతిబాపూలే పాఠశాల ఎదురుగా గుర్తు తెలియని వాహనం డీ కోవడంతో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. రోజు మాదిరి విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం సంభవించడంతో వడ్డేపల్లి వాస్తవ్యుడు హోంగార్డు సుధాకర్ దుర్మరణం చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచా రణను ప్రారంభించారు.




# ఒకే మర్డర్ కేసులో రెండు సార్లు ప్రెస్ మీట్

**- పెద్ద పత్రికలు, పెద్ద చానెల్స్ అంటూ ఒకసారి**
**- చిన్న ఛానల్స్, చిన్న పత్రికలు అని మరోసారి**
**- దేశంలో ఎక్కడా లేని విధంగా పోలీసుల మీడియా సమావేశం**

**షాద్ నగర్ ప్రభాత సూర్యుడు**
దేశంలో ఎక్కడ లేని విధంగా ఒకే మర్డర్ కేసులో రెండు సార్లు మీడియా సమావేశం నిర్వహించిన ఘనత షాద్ నగర్ పోలీసులకు దక్కుతుంది. ఎక్కడైనా ఓ కేసులో పోలీసులు ఒకేసారి ప్రెస్ మీట్ పెడతారు, అది చిన్న,పెద్ద మీడియా చానల్స్, పత్రికలు అని తేడా లేకుండా అందరు విలేకరులను కలుపుకొని మీడియా సమావేశం ఏర్పాటు చేస్తారు. కానీ హత్య జరిగిన కమ్మరి కృష్ణ కేసులో పోలీసులు సైబరాబాద్ పరిధిలోని షాద్ నగర్ ఏసిపి కార్యాలయంలో రెండుసార్లు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా రంగంలో చిన్న, పెద్ద పత్రికలు, మీడియా ఛానల్స్ అనేవి ఏవి పెద్దగా ఎక్కడ కనిపించవు. ఒక్కో సమయంలో చిన్న పత్రికలు, చిన్న చానల్స్ కూడా అవినీతి అక్రమాలను వెలుగులోకి తెస్తాయి. ఏ పత్రిక ఏ చానల్స్ విలువ వాటికి ఉంటుంది., కానీ ఇవేవీ పట్టించుకోని పోలీసులు చిన్న పెద్ద చానల్స్, పత్రికలు అంటూ




తేడా చూపిస్తూ రెండు సార్లు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. దీనిపై జర్నలిస్టు సంఘాలు, విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వంద శాతం పంట నమోదు ప్రక్రియ చేపట్టాలి




**- అవసరానికి సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలి**
**- వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి ప్రభాత సూర్యుడు**
జిల్లాలో వంద శాతం పంట నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనీవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖకు సంబంధించి రైతు భరోసా , పంట భీమా, పంట నమోదు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటు, వాటి తనిఖీ లు, మట్టి నమూనాలు సేకరణ, పంట దిగుబడి, లక్ష్యం, సాధింపు, వర్షాభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వందకు వంద శాతం పంటనమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. రైతు భరోసా, రైతు భీమా, పీఎం కిసాన్ లాంటి పథకాలను క్షేత్ర స్థాయిలో రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వానాకాలంలో పంటలను కాపాడు కోవడానికి తీసుకునే చర్యలపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలని పంటలకు సరిపడా యూరియా , డిఏపి, ఇతర ఎరువులను అందుబాటులో ఉంచాలని, ఎరువుల కృత్రిమ కొరత, ఎరువులను అధిక ధరకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక దిగుబడి వచ్చే లాభసాటి పంటలు, మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అంతే కాకుండా ప్రతి 15 రోజులకొకసారి పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేయాలనీ, నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్ష పాతం తక్కువ నమోదైన నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగు చేపట్టేందుకు మొగ్గుచూపు విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి విత్తనాలు కొరత లేదని సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో వరి సాగుకు జాప్యం అవుతున్నందున రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న తదితర ఆరుతడి పంటల సాగు చేపట్టే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. రానున్న 15 రోజుల్లో వర్షాలు పడనట్లయితే వరి సాగుకు అనుకూలత లేని కారణంగా ఆరుతడి పంటల సాగు విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. మిర్చి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరతలేదని ఎక్కడైనా విత్తనాలు కొరత ఉన్నట్లయితే ఆయా మండల వ్యవసాయ అధికారులను కానీ లేదా జిల్లా వ్యవసాయ అధికారిని కానీ సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఏదేని సహాయతకు జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ 7288894787 నంబర్ కు నేరుగా కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సేవ కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం

**- ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా కలవవచ్చు**
**- మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతన ఎస్పి గా వచ్చిన డి.ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్ ప్రభాత సూర్యుడు**
జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎస్.మహేందర్ పుష్ప గుచ్చం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించి జిల్లా ఎస్పి గా బాధ్యతలు స్వీకరించ్చారు. 2016 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఇంతకు ముందు హైదరబాద్ సిటి సౌత్ వెస్ట్ జోన్ ఎస్పి గా పని చేసి ప్రస్తుతము మెదక్ జిల్లా ఎస్పి గా పదవి భాద్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. తాను ప్రజల సేవ కోసం తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చనని అన్నారు. అలాగే జిల్లాలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే మానుకోవాలని లేదంటే అట్టి వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు ఉంటాయని ప్రజా శాంతికి ఎవరైనా భంగం కలిగించాలని చూస్తే ఉరుకునేది లేదని శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు చేపడతాం. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లను సందర్శిస్తా. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటా. నేరాలు కట్టడి చేసేందుకు నిఘా సారిస్తాం. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు. చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం. మహిళల పై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం వారి కోసం షీ టీమ్ ద్వారా మహిళలు, యువతుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతాం, నేరాల అదుపనకు రాత్రి వేళల్లో పెట్రోలింగ్, గస్తీ ముమ్మరం చేస్తాం. విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని మరింత పటిష్టం చేస్తాం.



సంఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తాం. రౌండ్ ది క్లాక్ పోలీసింగ్ వ్యవస్థను మరించి పటిష్టం చేస్తాం అని అన్నారు. తరచుగా నేరాలు చేసే వారు తమ పద్ధతి మానుకుని సమాజంలో మంచిగా బతకాలని అలాగే ప్రజలు పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్థనలు, ఫిర్యాదులు సమాచారం.. సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించడంలో ముందుండాలని ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థ పై నమ్మకం విశ్వాసం కలిగేలా విదులు నిర్వహించాలని బాధితులతో మర్యాదపూర్వకంగా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా కు వచ్చిన నూతన డి. ఉదయ్ కుమార్ రెడ్డి మెదక్ సబ్ డివిజన్ డిఎస్పి డా.రాజేష్ తూప్రాన్ సబ్ డివిజన్ డిఎస్పి వెంకట్ రెడ్డి సైబర్ సెల్ డిఎస్పి ఎస్ఆర్.సుభాష్ చంద్ర భోస్ ఏఆర్ డిఎస్పి ఎస్ఆర్ రంగ నాయక్ గారు, జిల్లా సిఐలు మరియు ఆర్ఐ లు, ఎస్ఐ లు ఏ.ఆర్ ఎస్ఐ లు డిపిఓ సిబ్బంది కలవడం జరిగింది.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి




**- జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి**

**కమాన్ పూర్ ప్రభాత సూర్యుడు**
కమాన్ పూర్ మండలంలోని అన్నీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని మండల, గ్రామ స్థాయి అధికారులకు సూచించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి తెలిపారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో శనివారం జూలపల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వాహణ పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా గ్రామ స్థాయి అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పారిశుధ్య నిర్వాహణ తీరు పట్ల అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాడ్ వంటి వ్యాధ్దుల బారిన పడకుండా ఉండాలంటే ఇంటి యజమానులు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో మురికి కాలువల్లో పూడికతీత చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని, తాగునీటి ట్యాంకుల్లో క్లోరోనేషన్ చేయాలని, పిచ్చి మొక్కలు తొలిగించాలని గ్రామ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో గల వివిధ పాత్రల్లో వర్షపు నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది వ్యాదుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఇంటి యజమానులు చూసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వాహణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో శేషయ్య సూరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, కారోబార్ బర్ల భూమయ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/ HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215